# పాత పుణ్యాలు

రవికి మంచి హుషారుగా, గొప్ప ఉత్సాహంగా వుంది.

ఎందుకంటే –ఈ రోజు కాలేజీ బంద్‌కని.

ప్రిన్సిపల్ కాని.... మాకే ప్రొఫెసర్లుంటా పీకాడి కాకపోతే ఇవతలి నే మిటిట్లో. ఈ రోజు లెక్చర్ పీనివర్సిటీ జరుపుకుంటున్నారు.

ఏది ఏమైనేళ్ళ కిందట విద్యార్థి. ఇప్పుడు ఒక ఇంటి యజమాని. భార్యగా, తండ్రిగా, కొడుకుగా, అన్నగా బరువుల రాత. బాధ్యతల మోత: ఆ రాత మోతలను మోయడానికి ఎముక గారిలో లాక్కొస్తే ఓ ఉద్యోగం!

బీదరికమనే మేగ్రాండులో పేదరికం విధించే.... వాటి కాళ్ళకింద నలగి: ఓ ట్యూషనవ్వగానే థర్డ్‌లో పట్టాడు, అక్కడ పీకితే చిన్న ఉద్యోగం. అక్కడ్నించి మరొక తన్నులో తంతే బెంగుళూరు:....అక్కడ్నించి ఉపరిష్టవాయు బస్సు చమురుకున్నులో పూరుకే తన్నబడ్డాడు — పడుతూ లేస్తూ బ్రతుకు గూడానూ:

ఆ మధ్య 'ఓల్డ్ స్టూడెంట్స్ మీట్' అనేది ఒకటి పీర్పడిందనీ.... అందులో పిల్లలకోసం కాలేజీలో కలుసుకుంటారని విని నుంచుండిపోయాడు. ఎంత పిలిచినా వెళ్ళలేదు.

ఎన్నేళ్ళకు మళ్ళీ కాలేజీని సందర్శించడం:

తన క్లాసులో ఎనభైమంది దాకా విద్యార్థులుండేవారు. ఇంకా తెలిసిన సీనియర్లున్నా.... జూనియర్లున్నా.... వీళ్ళంతా ఏం చేస్తున్నట్టు? ఎలా వున్నట్టు? ఎక్కడ ఉన్నట్టు?

మొత్తంగా మూడేళ్ళ కిందా పరీక్ష తప్పకుండా, ఒక బెంచీని పట్టకుండా, కేరింతలతో, కలబితో.... ఒకే ఉద్యోగా తలని మొలసి

తిరిగిన తన మిత్రులు వీర్రాజు, రాంబాబు, రాజారావు, విక్రమ్....వీళ్ళంతా ఎక్కడున్నట్టు? ఏం చేస్తున్నట్టు? ఇది ఏభాల సాంస్కృతిక నగరం కాబట్టి వీళ్ళంతా అయిక్రిడో ఉద్యోగాలు చేస్తూ ఉండవచ్చు.

వీళ్ళందరిలో తనకి ప్రాణస్నేహితుడు విక్రమ్: వాడిని చూడాలని వుంది. అవుతుందా? కాకపోతే పడిపోతాడు. ఒకటీ, రెండు ఏళ్ళు కాబోలు తమ మధ్య ఉత్తరాలు నడిచేవి. అంతే. ఆ తర్వాత వాడి ఫేట్ ఎటొచ్చిందో తెలీదు. ఈ రోజు వీళ్ళందర్నీ చూడగలిగితే? ఎంతకు రాము? వస్తాం తప్పకుండా వస్తాడు. వస్తాడు. వీర్రాజు, రాంబాబు, రాజారావు-వీళ్ళంతా వస్తారు. ఇంకెంతమందో వస్తారు. అందులోనూ ఈ రోజు ఆదివారం.... అంతా తప్పక వస్తారు — అని అనుకుంటుంటే రవికి పట్టరాని సంతోషంగా వుంది.

తను ఏ చీకూ చింతా లేకుండా, ఏ బరువూ బాధ్యతలేకుండా మంచి రోజులేవో గడిపాడంటే అది ఆ విద్యార్థి దశలోనే. గొప్ప స్నేహమంటూ చేస్తే విక్రమ్‌తో, తర్వాత వీర్రాజు, రాంబాబు, రాజారావులతోనే. ఆ రోజులూ, ఆ స్నేహం తనెలా మర్చిపోగలడు? ఆ రోజులు తల్చుకుంటే చాలు మనసు పులకరిస్తుంది. సాయంకాలపు చల్లగాలేదో తగిలినట్టు శరీరం హాయిగా ఉంటుంది.

అప్పటి తీయని అనుభవం కమ్మని కలగా నిలిచింది. ఆ కమ్మని కల మళ్ళీ తీయని అనుభవం కాబోతుంది ఈ రోజు.

అందుకే రవికి అంత హుషారు: అంత ఉత్సాహం:

తెల్లారకముందే ఇంట్లోంచి బయటపడ్డాడు.

గబగబా నడిచి కాలేజీకి చేరేడు. కాని గేటు దగ్గరే ఆగిపోయేడు. అలా చూస్తూ వుండిపోయేడు:

కాలేజీ భవనం ఆర్ద్ర పులపూకారంలో - నేలపై పడిపోయిన నెలవంకలా వుండి అందంగా, వెనక కొడిమూరంలో హాస్టల్స్ రెండూ.... ఆ పక్కనే తాటి వృక్షంలా జోపి కొండలూ.... చుట్టూ పచ్చపచ్చగా మామిడి తోటలూ.... కొడిమూరంలో కొండల దగ్గర పెద్ద లోయ.... ఆ లోయలో ఇష్టమైనప్పుడు షికార్లు కొట్టడానికే సృష్టించబడిందా —

అనిపించే చక్కటి తోట! ఎంత బావుంది!.... ఇంతకు ముందు చుట్టూ ప్రహరీగోడ లేదు; ఇప్పుడు వుంది. తోవ, తోవ పొడుగునా స్వాగతం చెబుతున్నట్టు — ఈ అరోక్ష వృక్షాలూ, నవివిధమొక్కలూ లేవప్పుడు. క్రోటన్స్, నైట్ క్వీన్స్, బంతులూ, చేమంతులూ, గులాబీలూ.... పరదోన్ని చక్కదిద్దాలి, పెంచి పెంచిన పూలు అసలు లేనే లేవప్పుడు. ఇప్పుడిప్పుడే ఎంత చక్కగా పెంచారు. మొత్తానికి ఆ ప్రాంతంలో విద్యా వనం ప్రకృతి ఒడిలో నిక్షేపంగా ఏర్పడిపోయేది రవి.

ఆ రోజు ప్రొద్దార్థం ప్రకాశం ఉపన్యాసం టిఫిన్.... తర్వాత ఆటల పోటీలు.... తర్వాత లంచ్.... ఆ తర్వాత జనరల్ నాలెడ్జ్ మీటింగు, మీతని కొల్లీగ్స్ ఏర్పాటు.... అయిపోయాక సాయంత్రం చీఫ్ గెస్టు ఉపన్యాసం, నాటికా, పాటలూ, ఫాన్సీ డ్రస్సులూ, మోనో ఏక్షన్లూ.... చివర్లో ప్రయిజ్ డిస్ట్రిబ్యూషన్.... ఇదీ కార్యక్రమం.

అయితే, రవి వచ్చినంత వేగంగా, ముందుగా ఎవరూ రాలేదు— ఎవరో ఆఫీసు బేరర్లూ, కొద్దిమంది కమిటీ మెంబర్లూ తప్ప:

రవి ఒక్కడే కాలేజీ, హాస్టల్స్ క్రలియ తిరిగేడు. హాస్టల్లో తను అప్పుడు వున్న గదికి వెళ్ళాడు. ఆ గది ఎలావుందో; అందులో ఏ మహానుభావుడు ఉంటున్నాడో చూద్దామని వెళితే ఇంకేముంది? గది కళ కోసివుంది అన్ని గదులూ అంతే. ఓహ్!.... దసరా సెలవులు గదా!

అక్కణ్ణించి తన క్లాస్ రూంకి వెళ్ళాడు. అప్పటి తన సీటులో చాలాసేపు కూర్చున్నాడు. ఏవేవో గురుతుగా నవ్వుకున్నాడు. పెన్సిల్తో మబెల వాయించేడు. కూనిరాగాలు తీశాడు. కాగితాలతో రాకెట్ చేసి పోపుబిడి కొదిలేడు. నిట్టూర్పులు విడిచేడు. అన్ని డెస్కులూ పరపరకుంటూ బైటికి వచ్చేశాడు.

మూడీ విద్యార్థులంతా ఒకరూ, ఒకరూ వస్తున్నారు. తెలిసిన ముఖాలు ఒకటీ, రెండూ పలకరించేయి.

ఆకలేసి.... మెస్ కి వెళ్ళేడు.

టిఫిన్ తయార్. ఉప్మా!

రవి నోట్లో వేసుకున్నాడు. నోరు కాలింది. 'అబ్బా!' అందామనుకున్నాడు గాని, పిల్లలకుండా నోరు అంటుకుపోయింది. ఒకటోరకం పేను, ఇదే ఇల్లయితే ఇల్లాలి ముఖం ఉష్ణోగ్రతతో పావనం అయిపోయేది. ఇక కాఫీయా! అది కాఫీ కాదు, కషాయం. దానికి తోడు ప్లాస్టిక్ గ్లాసుల కంపు!

రవి కొంత దూరం నడిచి, నడిచి ఒక మామిడి చెట్టు కింద నడుం వాల్చేసాడు. రవికి తల్లి ఒడిలో పడుకున్నట్టుంది. చల్లనిగాలి చక్కగా, చిక్కగా తగులుతోంది. ప్రాణం ఎంతో హాయిగా వుంది. ఏవో తెలియని లోకాలోకి తేలిపోతున్నట్టు వుంది. మురికి కూపంలాంటి తన బతుక్కి దూరంగా జీవితమంతా ఇలా హాయిగా, నిశ్చింతగా వుండిపోవాలని వుంది. ఇక్కడే చచ్చిపోవాలని వుంది.... ఏవరో తట్టినట్టయింది. తుళ్ళిపడి లేచాడు.

తన కళ్ళముందు వీర్రాజు!

అరె, అరె, వీర్రాజు. హాయ్ హాయ్ వీర్రాజు!

ఎన్నాళ్ళకెన్నాళ్ళకి!

రవి వీర్రాజుని గట్టిగా వాటేసుకున్నాడు. వాణ్ణి తనివితీరా చూశాడు.

వెధవ ఎంత మారిపోయాడు! అప్పుడు ఎండీ నరంలా వుండేవాడు. ఇప్పుడు ఎనుబోతు ఎనుబోతే. అప్పుడు పొట్ట కనిపించేది కాదు. ఇప్పుడున్నది పొట్టకాదు - తొమ్మిదో నెల కడుపు! అప్పుడు మెడ పన్నంగా, కొంగ మెడలా వుండేది. ఇపుడా మెడ ఏది? మంచులా కరిగిపోయిందా? మెడ స్థానంలో గంగదోలు చోటుచేసుకుంది. దొక్కు ఇంజను స్టార్టు చేస్తే బాడీ, బాడీఅంతా ఖడఖడమనికదిలిపోయేట్టు - వాడు నవ్వితే ఒళ్ళంతా ఊగిపోతోంది. ఓరి దిబ్బ వెధవా! - అనుకున్నాడు రవి.

ఇద్దరూ అక్కడే చతికిలబడి ఎన్నో కబుర్లు చెప్పుకున్నారు. మరెన్నో సంగతులు మాటాడుకున్నారు. కాలేజీ కుర్ర చేష్టలను నెమరు వేసుకున్నారు. పళ్ళు పదహారు బయట పెట్టారు.... అయితే అప్పటి వీర్రాజుతోనే అప్పటిలానే మాటాడుతున్నట్టు అనుభూతి పొందలేక పోయేడు రవి.

పీర్రాజు ఆఫీసరన్నని చెప్పుకున్నాడు. తన చేతికింద పదిమంది ఉద్యోగులున్నారన్నాడు. వాళ్ళను ఎలా అజమాయిషీ చేసేది గొప్పగా, దాబుగా చెప్పుకున్నాడు. ఖరీదైన వాళ్ళతో పేకాట, క్లాగుడు తన నాగరికతగా వివరించేడు. పుచ్చటగా ముగ్గురు పిల్లలని చెప్పేడు. తన భార్య అందగత్తె అని, గొప్ప ఇల్లాలని చెప్పాడు. కాని అసలు విషయం – ఆమె తనతోనే వుంటూ మరొకరితో అక్రమ సంబంధం పెట్టుకున్నట్టు, తను మాత్రం ఏమీ చేయలేకపోతున్నట్టూ, ఆమె తెచ్చిన డబ్బుకి, చుట్టూ వున్న సంపాదనకి వదులుకొని, పిల్లలందర్నీ దగ్గరుంచుకొని, ముఖం చేతిలో పెట్టుకుని కన్నీళ్ళు పెట్టుకోలేక కాక చెప్పుకోలేక.

అసలు ఎవరిని ఎలా పెనవేస్తే నేమి, తెంపుమన లేనిపోని గొప్పలకి పెంచిపోషించిన ప్రయోజనమేమిటి? అప్పటి కష్టమేమిటి, అప్పటి నిష్ఠూరమేమిటి ఏది? కుంచె బద్దలుకొట్టినట్టు మనసు పిప్పి మాటూర్డం ఏమనసులు?

అప్పటి పీర్రాజుకీ, ఇప్పటి పీర్రాజుకీ ఆకృతిలోనే కాదు, స్వభావంలో కూడా ఎంత తేడా?

పీర్రాజుని చూడగలిగాడన్న ఆనందం రవి పొందితే పొంది వుండవచ్చు. కాని అప్పటిలా పీర్రాజుతో ఎంజాయ్ చేయలేకపోయాడనేది రవి ముఖంలో స్పష్టంగా, ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

రవి మిగతా స్నేహితులు రాజారావు, రాంబాబు. విక్రమ్‌ల గురించి అడిగేడు. రాజారావు గురించి తప్ప తక్కిన ఇద్దరు గురించీ తెలిసిందన్నాడు. రాజారావు ఏదో చిన్న ఉద్యోగం చేస్తున్నాడని, తన కష్టం ఫలప్రదం కనిపిస్తోందని చెప్పాడు. ఇంకా వాడి గురించి వివరాలు అడిగితే అంతకన్నా మరేమీ చెప్పడానికి లేదన్నాడు. అంటే స్నేహం సాగడం లేదన్నమాట! వెధవ చిన్న ఉద్యోగితో నాలాంటి ఆఫీసరు స్నేహం సాగించడమేమిటి? అన్న ధోరణి పీర్రాజులో పసిగట్టి రవి నొచ్చుకున్నాడు.

ఇద్దరూ లేచారు. ప్లేగ్రౌండులో జనం గుంపులు, గుంపులుగా వుంటే అటువైపు నడకలు సాగించారు; చేరారు. ఎవర్నో చూసి 'హలో'

అంటూ వీర్రాజు రవిని విడిచి వెళ్ళిపోయేడు. మళ్ళీ రాడేమో; అవును. మరి తనేమైనా ఆఫీసరా ఏమా? – రవి నొచ్చుకున్నాడు.

ఆటల పోటీలు సాగుతున్నాయి.

ఆడే వాళ్ళతోనూ, ఆడుతున్న వారిని చూస్తున్న వాళ్ళతోనూ నిగతా మున్నూరు స్నేహితులు గాని, క్లాసు మేట్సుగాని, చివరికి తెలిసిన మొఖాలు గాని ఉన్నారా?

పెదికాడు రవి– తీర్థంలోతప్పిపోయిన పిల్లల్ని వెతుకుతున్నట్టు, ఒకసారి, ఒకరూ పరిచయ ముఖాలు కనిపించారు. పలకరింపులు పంచేస్తున్నావంటే – ఏం చేస్తున్నావ్? బిఏ. అయిపోయింది?

ఆటల పోటీలు చూస్తున్నాడు రవి. ఆటలు సిల్లీగా వున్నాయి. నవ్వు పుట్టుకొస్తున్నాయి.

ఆడుతున్న వాళ్ళంతా ఒకప్పుడు మంచి ప్లేయర్సు. పెద్ద ఆటగాళ్ళు. కాలేజీ వదిలేక, జీవితమనే ముళ్ల బాటలో, బ్రతుకు తెరువు వెతుకులాటలో కింబా, మీదా కొట్టుకుపోతున్న వాళ్ళకి – ఆటలు ప్రాక్టీస్ చేసే తీరిక, ఓపిక, ఉత్సాహం ఇకనేం వుంటాయి? ఉన్నా మన దేశంలో స్పోర్ట్సుకి ఎంకరేజ్‌మెంటేదీ? సమపాయాలేవీ?

వీళ్ళంతా కాలేజీలో అప్పుడెప్పుడో ఆడాక మళ్ళీ ఇదే ఆడ్డం? ఇంకెలా వుంటుంది? అప్పటి పెద్ద ప్లేయర్సు ఇప్పుడు చేతగాని వాళ్ళై ఆవి నవ్వుల పాలౌతున్నారు. నవ్వుతున్న వాళ్ళంతా 'మనం కనీసం ఈ లోజ్ నా నవ్వాలి.' అని నిర్ణయం కృత్రిమంగా నవ్వుతున్నట్టు అనిపించింది రవికి.

ఇంతలో ఒక ప్లేయర్ విసిరిన డిస్క్ విష్ణు చక్రంలా కదిలి. ముందుకి వెళ్ళకుండా సర్రేమని మనుషుల మీదికొచ్చింది. చచ్చాడ్రోయ్ అన్నారు. రవి చావలేదు; దబ్బున కూర్చుండిపోయాడు. లేకుంటే మెడ కాయ మీద తలకాయ లేకుండా పోయేది: 'ఇక్కడుండడం అంత క్షేమకరం కాదురా బాబు'ని కదిలాడు. ఆడిటోరియంలోకి వెళ్ళాడు.

ఆడిటోరియంలో కొందరు షటిల్ ఆడుతున్నారు. ఆడుతున్న వాళ్ళలో కొందరు రవిని పలకరించారు. మరి కొందరిని రవే పలకరించాడు.

ఒకడు ఒకొక్క నెంబరూ తీసి అనౌన్సు చేస్తుంటే.... మిగతా వాళ్లు కేకలెయ్యడం, చూలలు పెయ్యడం, జోకులు పేల్చటం, ఫోటాల్ని పెప్పడం.... పెంటితనం చేస్తున్నారు వీళ్ళంతా చదువుకునేటప్పుడు మహా పెంటితనం చేసిన వాళ్లం. అందుచేత అబ్బాయిని పెంటివాళ్ళం కాబట్టి ఇబ్బడి పెంటితనం చేయక తప్పదని చేస్తున్నట్టుగా తోచింది కవికి.

ఇవంతా చూస్తుంటే ఆదేదో సినిమాలో ఏవైతమాచేళ్ళ మునలి నుమని బిచ్చగాళ్ళ పిల్లాడిని క్రిస్టియన్లని హాఫ్‌పాంటు వేసుకున్న ట్టుంది. హాఫ్‌పాంటు వేసుకుని ఐస్‌క్రీమ్ చేస్తే పట్టుకొని, హాఫ్ బిరట్‌తో వెళ్ళిపోయి, ముందు పిల్లి వేషాలు వేసినట్టుంది! ఉయ్యాల్లో పోసి పెంచిన వాణ్ణి మాని, పారిపోదామని, ఉయ్యాల్లోంచి పాపని తీసి పారేసి, ఇబ్బడిగొట్టుకుని, బట్టలు విప్పేసి, నోట్లో బొటనవేలు పెట్టుకొని ఉయ్యాలెక్కినట్టుంది! అవును మరి! లేకుంటే ఏవిటీ ఏ వయసులో చేష్టలు ఆ వయసులోనే అందం, అర్థమూనూ! అని అనుకుంటాడు కవి. తప్పు కదూ అని అడిగాడు. మూడు మహాపాయలు లాస్: ప్చ! ఏం చేస్తాం?

మధ్యాహ్నం లంచ్! వెజిటబుల్ బిరియానీ రడీ!

ఏం లాభం? చెత్తగా వుంది. బిరియానీ చెత్తలా వుందనుకుంటే చెత్తలో చెత్తలా పిల్లి కూతలూ. కుక్క అరుపులూ, గ్లాసుల గలగలలూ, బల్లల చదచదలూ, జోకులూ, ఈలలూ, బోండ్ర కప్ప నవ్వులూనూ!.... మెంటల్ పేషంట్ను మెస్సులా అనిపించి నవ్వుకున్నాడు కవి. తనెందుకు వీళ్ళందరిలా ఎంజాయ్ చేయలేకపోతున్నాడు? తనే కాదు, ఎంజాయ్ చేస్తున్నట్టు కనిపిస్తున్న వీళ్ళంతా నిజంగా ఎంజాయ్ చేస్తున్నారా? లేదు, లేదు. అంతా నటన! తెచ్చి పెట్టుకున్నది.

యస్! అంతే. ఏమంటే వీళ్ళంతా నిజంగా నవ్వొచ్చిన్ను కాకపోవడమే. ఇప్పుడు ఏ పని చేస్తామన్నా ఆలోచనే! భయం. పెనిగిడుగు. సర్దుకుపోవడం. దానికన్నానికి తల వంచడం.... వీళ్ళందరిలో అప్పటి జీవం, కళ, చైతన్యం ఏవీ? వాగడం, పోరుషం, కోపం, ప్రకోపం, నిజాయితీ.

నిక్కచ్చితనం పేమి? అప్పటి మిడిసిపాటు, ఉద్రేకం, స్వచ్ఛమైన నవ్వు, లోకాన్నే ఎదిరించగల ధీమా, దర్జా, దర్పం ఏవి అసలు వీవి?

అసలు ఈ పిచ్చివాళ్ళెనా అప్పుడు నిజంగా పెంకితనాలు చేసిండి? మిడిసిపాటు కడిండి? - నవ్వుకున్నాడు రవి.

బిరియానీ గొడుల కేసే జావగా వుండి! వదిలేసి లేచిపోయేము రవి. చేతులు కడుక్కొని కిళ్ళీ వేసుకుంటుండగా - ఎవడో వెనక నుంచి పట్ మనిపించాడు, నెత్తిమీద! బెల్ల గట్టిగా తగిలిందేమో రవికి బిర్రెత్తు కొచ్చింది. వెనుతిరిగి చూశాడు. చూస్తే ఇంకెవరు? రాజారావు!

వాణ్ణి పోల్చగలిగాడే తను!

కడుపు నిండిపోయింది రవికి.

"ఏరా! నీకోసం తెల్లారినుంచి చూస్తూ చస్తున్నా. కనిపించి చావ్వేం!.... ఇటేనెంటి రావడం! చూస్తుంటే కేవలం తిండి కోసమే పరిగెత్తుకొచ్చినట్టున్నావ్!"

"యస్. ఎగ్జాక్ట్! కరక్టుగా చెప్పావు.... ఒరే బాబూ! మన దగ్గర బలవంతంగా అయిదు రూపాయల చందా కలెక్ట్ చేశారు. మనీ ఇవ్వకూడదనుకుంటే పెద్ద మొగమాటం మనకి. ఇష్టం లేకపోయినా ఇవ్వాల్సొస్తుంది కదా! అందేసే ఫ్రీకలమయ్యి బిరియానీ తినేసి అయిదు రూపాయలు కట్టించేద్దామని వచ్చేను. నిజం! అవున్రా!"

"ఓరి వెధవా!" అని ఒడి పకపకా నవ్వి -" ఆ బిరియానీ గొట్టి తినవు. కుక్కలు మట్టవు, తెలుసా!" అన్నాడు.

"తెలీనిక్కాదైమ! గొడ్డూ, కుక్కలూ తినలేకపోతే పోయేయి!.... కాని నేను తినగలన్రా బాబూ తినగలను. అయిదు రూపాయలు కక్కేస్రా బాబూ, అయిదు రూపాయలు! మాటలా, మజాకా! అంత కష్టపెనని తలుచు కుంటేనాలు గాక్కూడా గొంతుక లోంచి కరిగెళ్ళిపోరాయి....ఉంటుంటు. ముందు భోజనం, తర్వాత విశేషాలు" అని మొట్టికోకి పరిగెట్టాడు రాజారావు.

అరగంట భోజనం చేసి బ్రేక్ మంటూ వచ్చాడు.

"ఒకేయ్ డిసెంట్రీ పట్టుకోగల్దురా" అన్నాడు పవి.

"మన కలాంటి దయం లేమిరా బాబూ, పద, పద, ఆ పెట్టు కెండి కాసేవు కూర్చొని ముచ్చటిద్దాం"

ఆ పెట్టు దగ్గర కెళ్ళారు. కూర్చున్నారు. ముచ్చట్లలో పడ్డారు.

రాజారావు ఎంత మారిపోయాడు?

చదువుకునే రోజుల్లో రాజారావది లావు పర్సనాలిటీ, అప్పుడు వాడి చేష్టలు చిత్రంగా వుండేవి. వాడి పొట్ట చాకలి బానలా ఎత్తుగా. అసహ్యంగా ఉండేది. అందుచేత పొట్టతగ్గడానికి ఏవేవో ఆసనాలు వేసేవాడు. వ్యాయామాలు చేసేవాడు. తెల్లారి లేచి పరిగెట్టేవాడు. ప్రతి ఆదివారం స్విమ్మింగ్‌పూల్‌కెళ్ళి డబ్బులు చెల్లించి పూట, పూటంతా ఈదేవాడు. అయినా పాడు వాడి పొట్ట తగ్గలేదు. అన్ని కష్టాలు పడ్డా పోని పొట్ట రాజారావు కిప్పుడు మిల్లిమీటరంత ఏమిటి? అసలు లేనేలేదు పొట్ట దొక్కలా వుంది. మనిషి బక్కగా వున్నాడు.

అంతేకాదు, రాజారావు చదువుకునే రోజుల్లో ఇంకో గమ్మత్తు కూడా చేసేవాడు. తల దువ్వేటప్పుడు ఒక పేట్రుక దువ్వెనలో దిక్కుకొంచెం చాలు బంగారం పోయినంత బాధపడిపోయేవాడు. రకరకాల నూనెలూ, క్రీములూ, మందారపూలూ సంపాదించి కేశ సంపదని కాపాడుకోవానికి ప్రయత్నించేవాడు....అలాంటి రాజారావు తల ఇప్పుడు సున్నాగా ఉంది! ఎంత సున్నాగా వుందంటే 'వాతాపి గణపతింభజేహం' కృతిని పాడుతూ పాటం పాయించాలన్నంత సున్నాగా ఉంది.

"అరే, రాజారావ్, నీ బంగారపు జుట్టుని రక్షించుకోలేకపోయినా, కనీస్ మాత్రం తీయించేసుకున్నావ్!"

రాజారావు నవ్వాడు. అది నవ్వా?

---

పెళ్ళి కావల్సిన ఇద్దరు చెల్లెళ్ళు, ముండమోసిన అక్క, మంచం పట్టిన శవం కాని శవం లాంటి ముసలి తండ్రి, రోగిష్టి పెళ్ళాం, అయిదు గురు పిల్లలూ (అందులో నల్గురొచ్చి ఆడపిల్లలేనట!), అరువులూ, అప్పులూ, పరిష్వక్ష కంపుకొట్టే కొంప (అదీ అద్దెదే!)....వీటితో, గొడ్రె తోక జీతంతో సుఖసుంతంలో సతమతమయ్యే రాజారావుకి జుట్టు రాలిపోవడం ఒక దిందా; అద్దాలతో పేగులు ఆర్చుకుపోతుంటే ఇకనేం పొట్ట!

ఏమి చిత్రం! బక్క వీర్రాజు దిబ్బడై పోతే, దిబ్బ రాజారావు బక్కవాడై పోయాడు!

ఈ పదిహేనేళ్ళు తన స్మృతిపథంలో ఎప్పుడూ కాలేజీ కుర్రాళ్ళ గానే మెదిలాడే వీర్రాజు, రాజారావులు ఇక అలా మెదలరు. అలా కాన రారు. అమృతం తాగినట్టు అలా కుర్రవాళ్ళుగానే కదిలే కలరు క్రీలు మస్తిష్కంలో మరుగున పడిపోయి, ఈ కొత్త ముఖాలు, మాసిన ముఖాలు చోటుచేసుకుంటాయి కాబోలు—అనిపించి రవి మనసు చివుక్కుమంది.

"ఒరే! మన జీవితాలు ఇంత చిమ్మచీకటిగా అయిపోతాయను కున్నామా? ఎన్నో కబుర్లూ, సినిమాలూ, సెక్సూ, పాలిటిక్సూ. ఎన్నో —మరెన్నో సంగతులు చెప్పుకున్న మనం ఇలా దరిద్రపునే ఊబిలో దిగబడిపోతామని మాటవరసకైనా, సరదాకైనా అనుకోగలిగామా?"—రవితో కాకుండా మబ్బులతోను, చెట్లతోనూ, కొండలతోనూ అంటు న్నట్టుగా వుంది రాజారావు ధోరణి.

గాలి బరువుగా నిట్టూర్చింది. నిశ్శబ్దం ఓ రెండు నిమిషాలు భయం కరంగా తాండవించింది.

"లేరా, పదరా! ఆ నలుగురిలో కాస్సేపు తిరుగుదాం, ఈ రోజు కూడా ఎందుకు బాధలు తలచుకొని బాధపడ్డం" అని రాజారావు లేచి, రవిని లేపాడు. రాజారావు ముఖాలకిక రంగు పూసుకుండా మంటినాశ్రితన్న మాట! రవి దీర్ఘంగా నిట్టూర్చేడు. ఇద్దరూ నడవ నారంభించారు.

"ఒరే, నీవు, వీర్రాజు కనిపించేరు కాని రాంబాబు, విక్రమ్ కని పించలేదు. ఏరి వాళ్ళు? ఈ వూళ్ళో లేరా?"

"విక్రమ్ సంగతి తెలీయగాని, రాంబాబు గురించి మటుకు తెల్సు."

"ఏది వాడు? ఏం చేస్తున్నాడు?"

"ఏం చేయడానికైనా, వాడసలు వుంటే కదరా!"

అంటే?....రవి గుండెలు చడదడమున్నాయి. నడుస్తున్నవాడల్లా ఆగిపోయి, రాజారావుని ఆపేసి, సరిగా చెప్పమన్నాడు.

"చెప్పడానికేముందిరా, రవీ, వాడు నక్సలైట్లలో కలిసిపోయేడు. శ్రీకాకుళ పోరాటంలో వీర మరణం పొందాడు"

ఒకేసారి భూమి దొర్లుకుపోయి, అగాధంలోకి, పాతాళంలోకి దిగిపోతున్నట్టుగా వుంది. నిజమేనా? రాంబాబు చచ్చిపోయేడా? నమ్మశక్యం కాలేదు ఎవరికి. రాంబాబు ఎంత అమాయకంగా ఉండేవాడు! అసలు మాట్లాడే వాడు కూడా కాదు. ఎప్పుడూ, ఏవో పుస్తకాలు మటుకూ చదివేవాడు. వాడి కుండబ్రద్దలు విప్లవాగ్ని భాండం ఉందనీ, అది మండి, పేలి, పగిలి, చాలామంది పారి. ప్రవహించి ప్రభుత్వాన్నే గడగడ లాడిస్తాడా రాంబాబని ఎవరనుకోగలిగారు?

ఎప్పుడో కాలుప్పలకే చచ్చిపోయిన రాంబాబు ఇప్పుడిప్పుడు వరకూ తన స్మృతిపథంలో బతికే ఉన్నాడు. ఇక ఉండడు. ఇకనేం వుంటాడు—కఠోరమైన, భరింపరానిదైన నిజం తెలిసాక. అయితే—

పీడిత జన విముక్తి కోసం పోరాటంలో పాల్గొని, ప్రాణాలర్పించిన తన మిత్రుడి త్యాగనిరతికి జోహార్లర్పించకుండా వుండలేకపోయాడు రవి.

రాజారావు కాసేపు ఉంది, మరిక వుండలేనని, ఇంటి దగ్గర చాలా అర్జెంటు పనుందని చెప్పి దొడ్లో సైకిలు మీద వెళ్ళిపోయేడు. అంతే మరి. అంతే రాజారావు ఇపుడు పైలా పచ్చీసుగాడు కాదుగా!

ఆఫీసులో సర్వసభ్య సమావేశం జరుగుతోంది. అబ్బులు బయల్దేరాడు. అక్కడ విక్రమ్‌ని గురించి ఎవర్నీ వాకబు చేయగూడదని నిశ్చయించుకున్నాడు ఏమంటే మరే భయంకర నిజాలు బయటపడతాయో అని భయం!

రవి ఉడిటోరియంలో అడుగెట్టాడు. అక్కడ ముఖాలన్నీ అప్పటి లేతవైన, స్వచ్ఛమైన ముఖాలు కావు. అన్నీ ముదర ముఖాలు. ముసలి ముఖాలు. మాసిన ముఖాలు!

వీళ్ళందర్నీ ఎక్కడెక్కడి నుంచో బలాత్కారంగా తీసుకొచ్చి, జబ్బకట్టిగా కూర్చోపెట్టి, కొరడాలతో చెళ్ళుమనిపిస్తూ స్తూడెంటు చేష్టలనే నాటకం ఆడిస్తున్నారా- అనిపించింది రవికి.

వీణ్ణా, వీళ్ళ అల్లరీ చూస్తుంటే తనకి అరవ డబ్బింగ్ సినిమా గుర్తుకొచ్చింది. తెరమీద బొమ్మలు చూస్తూ మాటలు వినలేం. మాటలు

వినాలంటే- చచ్చినట్టు బొమ్మ చూడకతప్పదు. సరిగ్గా ఇక్కడ పడిస్తే అలానే అనిపించింది రవికి.

నిజానికి ఓల్డ్ స్టూడెంట్ కౌన్సిల్ కార్యవర్గమంతా బ్రహ్మాండంగా కష్టబడింది. కాని టిఫిన్, లంచ్ చెత అయిపోవడంతో — వాళ్ళు ఇంతపడ్డ కష్టమంతా బూడిదలో పన్నీరైపోయింది. తిండికి అంత గొప్ప గుణం వుంది మరి!

వచ్చే ఏటికి నూతన కార్యవర్గం ఎన్నికయింది. ఈసారి పేనేక్ మొంటంతా జూనియర్స్‌కి ఇచ్చారు. 'ఇక మేము చేయలేం, అలసిపోయాం. ముసలివాళ్ళమై పోయాం. వచ్చే ఏడాదికి మేం బతుకుతామో, లేదో కూడా చెప్పలేం' అన్నట్టు పెత్తనమంతా జూనియర్స్ చేతికిచ్చి సీనియర్స్ తప్పుకున్నారు.

సాయంత్రం ప్రోగ్రాం స్టార్టయింది.

చీఫ్ గెస్టు వచ్చాడు. (చీఫ్ గెస్టుగా సాధారణంగా ఒక కొత్త కారీ పరిశ్రమ మానేజింగ్ డైరెక్టర్‌నో, జనరల్ మేనేజర్‌నో ఆహ్వానిస్తుంటారు. ఏమంటే మాజీ విద్యార్థుల్లో నగానికి పైగా నిరుద్యోగులే కదా. వాళ్ళకి ఏమైనా ఉద్యోగాలు చూపకపోతాడా, ఇవ్వకపోతాడా అని అర్థంలేని పిచ్చినమ్మకం, వెర్రి ఆశానూ). ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించాడు. ఇతనెవరో కొత్త ప్రిన్సిపాల్! అప్పటి ప్రిన్సిపాల్ అప్పటికే ముసలి ముండాకొడుకు. ఈ పాటికి టపా కట్టేసే వుంటాడు!.... సేజ్ మీద వరసలో కూర్చున్న లెక్చరర్సు కొత్తవాళ్ళే—అదిగో ఆమూలకి బొగలి బిసోలా కూర్చున్న హిట్ ఇంజన్స్ లెక్చరరు తప్ప! ఎవరు పోయినా నేను ఉన్నాను. ఎవరు చచ్చినా నేను చావకుండానే వున్నాను' అన్నట్టు చేతులు కిట్టుకుని వున్నాడు. అతను తప్పించి తెలిసిన లెక్చరర్లు మరెవరూ కనిపించలేదు.

చీఫ్ గెస్టు ఉపన్యాసం— దొరికిందే చాన్సని — సాగిపోతోంది!

ప్రయిజులు కొట్టేయడానికి హాల్లోకి ఫాన్సీ డ్రెస్సులు ఒకటి, ఒకటి ఎంటర్ అయిపోతున్నాయి. ఈ మధ్యన ఇది మామూలై పోయింది. ఫాన్సీ డ్రస్సుగాళ్లు స్టేజిమీద కాకుండా ఆడియన్సులోనే

కలిసిపోయి— చివర్లో 'అరె! ఇది వేషమా! నెభాష్ నెభాష్' అనిపించుకొని, ప్రేయిజులు కొట్టేడామని తాపత్రయపడి పోతారు.

ఒకడు బిచ్చగాడు వేషంలో- ఓపక్క గెస్టు ఉపన్యాసం సాగుతుండగానే- లెక్చరర్ల దగ్గరకెళ్ళి అడుక్కుంటున్నాడు. ఉపన్యాసమిచ్చి అలిసిపోయి చీఫ్ గెస్టు కూర్చుంటే అతనికి సోది చెబుతానమ్మ, సోది చెబుతా'నంటూ ఎరికల సాని వచ్చి చేయి లాక్కుంది. ఒక పిచ్చోడు ద్వారం దగ్గర నిలబడి ఆడిటోరియంను, మనుషుల్ని వింత వింతగా చూస్తూ మూగసైగలు చేస్తున్నాడు.

గెస్టుని కించకు దించేసి స్టేజీమీద నాటిక మొదలు పెట్టారు. (నాటిక అయిపోయేక చీఫ్ గెస్టుగారి శ్రీమతిచే ప్రయిజ్ డిస్ట్రిబ్యూషన్ అన్నమాట) నాటిక బోర్ కొడుతోంది రవికి. ఏవిటో తెలుగు నాటికలు! నిజ జీవితంలో ఎంత చక్కగానో నటిస్తారు. అదే స్టేజీ ఎక్కి నటించరా అంటే బిర్ర బిగుసుకుపోయి, అర్థంలేని, అసహజమైన నటన చేస్తారు! నాటికను చూడలేక చూస్తున్నాడు. అంతలో—

చివర్న కూర్చున్న రవి పక్కన ఒకడు వచ్చి కూర్చున్నాడు.... వాడ్ని చూసి నిర్ఘాంతపోయాడు. కుష్ఠువాడి వేషం! ఎందుకొచ్చిన వేషాలు! ఎందుకో ఈ వేషాన్ని కల్పించే భయంకర వేషాలు! ఆ వెధవ ప్రేయిజు కోసం, కీర్తి కోసం, మెప్పుకోసం మనిషికి ఎంత తీవ్రమైన దాహమో- ఈ వేషం చూస్తేనే అర్థమవుతుంది అనుకున్నాడు.

'ఏరా! బాగున్నావా?'

ఏమీ: మాట్లాడలేకపోయేడు రవి.

"ఎవరబ్బా ఇతను?.... ఎవరు?"

"నేను.... విక్రమ్ని!"

"ఓర్నీ! నీ అసాధ్యంగూల. నిన్ని వేషంలో పోల్చలేక పోయానురా"- విక్రమ్ అని తెలియగానే రంగుల స్వప్నాలూ, వెన్నెల వెలుగులూ, బుగ్గిటి జిల్లులూ, చుక్కలూ, జాజులూ, గలగల నవ్వులూ గుప్పుకొచ్చాయి. ఎంతో, మరెంతో ఆనందమైపోయింది రవికి!

వీడికి ఇలాంటి వేషాలంటే పిచ్చి ఇంకా పోలేదన్నమాట! అంచ గాడు. మంచి పర్సనాలిటీ. చెప్పుకోదగ్గ నటుడూను. అంచేత సినిమాల్లో ప్రయత్నించ మనేవాళ్లు. చాలా ప్రాజెక్టులు కొట్టుకొచ్చేవాడు నాటిక పరిషత్తుల్లో.

"ఒరే! విక్రమ్.... నీకీ పిచ్చి ఇంకా పోలేదన్నమాట.... మొత్తానికి నీ వేషం చాలా సాచురల్‌గా ఉంది. అలా చూడు ఫస్ట్ ప్రాజెక్టు నీకే వస్తుంది" అన్నాడు రవి ఉత్సాహంగా.

"అవును. నాది భయంకరమైన వేషం. ఈ ప్రపంచమే ఒక రంగస్థలం. నీవు కూడా నటుడివే. నీదీ వేషమే!"

"అంటే?"

"ఇది నేను వేసుకున్న మేకప్‌కాదు. దేవుడు వేసిన మేకప్! అంచేత ప్రాజెక్టు ఇవ్వరు, తన్ని తగిలేస్తారు.... రవీ! మిమ్మల్నందర్నీ చూడాలని చీకట్లో దొంగచాటుగా వచ్చాను. చాటుగా అందర్నీ చూశాను. నా అదృష్టం కొలదీ నిన్ను కూడా చూశాను. అదే చాలు నాకు. అదే నాకు ప్రైజుని మించిన ప్రైజు.... వస్తానిక రవి"— అంటూ చీకటిలో కెళ్ళిపోయేడు విక్రమ్ గబగబా!

రవి రవిలా లేడు. తను ఉన్న భవనం కూలిపోతోంది. చెట్లూ, కొండచరియలూ తనమీద పడిపోతున్నాయి, అందంగా వుందనుకున్న ప్రకృతి అంతా తుపాను భీభత్సంలో కొట్టుకుపోతోంది. అందులో తను ఇన్నాళ్ళుగా అనవరతం మనోమందిరంలో నిలుపుకున్న అలనాటి మధుర స్మృతులు.... ఈరోజు బీటలు వారి శిథిలమై జీర్ణ కొట్టుకు పోతోంది.

'విక్రమ్! ఒరే విక్రమ్' అంటూ చీకట్లోకి పరిగెత్తాడు రవి!